# ఎస్తేరు 1వ ఆధ్యాయము

1 అహష్వేరోషు దినములలో జరిగిన చర్య వివరము. హిందూ దేశము మొదలుకొని కూషుదేశము వరకు
నూట ఇరువది యేడు సంస్థానములను అహష్వేరోషు ఏలెను. 2 ఆ కాలమందు రాజైన అహష్వేరోషు షూషను
కోటలో నుండి రాజ్యపరిపాలన చేయుచుండగా 3 తన యేలుబడి యందు మూడవ సంవత్సరమున తన
అధిపతులకందరికిని సేవకులకును విందు చేయించెను. పారసీక దేశము యొక్కయు మాద్యదేశము యొక్కయు
పరాక్రమశాలులును ఘనులును సంస్థానాధిపతులును అతని సన్నిధినుండగా4 అతడు తన మహిమగల రాజ్యము
యొక్క ఐశ్వర్య ప్రభావములను, తన మహత్యాతిశయ ఘనతలను అనేక దినములు, అనగా నూట ఎనుబది
దినములు కనుపరచెను 5 ఆ దినములు గడిచ తరువాత రాజు షూషను కోటలోనున్న అల్పులకేమి ఘనులకేమి
జనులకందిరికిని రాజు కోటలోని తోట ఆవరణములో ఏడు దినములు విందు చేయించెను. 6 అక్కడ ధవళ
ధూమ్రవర్ణములుగల అవిసెనారతో చేయబడిన త్రాళ్లతో చలువరాతి స్తంభములమీద ఉంచబడిన వెండి కమ్మిలకు
తగలించిన తెలుపును ఊదారంగును కలిసిన తెరలు వ్రేలాడుచుండెను. మరియు ఎరుపు తెలుపు పసుపు నలుపు
అయిన చలువరాల్లు పరచిన నేలమీద వెండి బంగారుమయమైన జలతారుగల పరుపులుండెను. 7 అచ్చట
కూడినవారికి వివిధమైన బంగారు పాత్రలతో పానమిచ్చుచు, రాజు స్థితికి తగినట్టుగా రాజు ద్రాక్షారసమును
దాసులు అధికముగా పోసిరి. 8 ఆ విందు పానము ఆజ్ఞానుసారముగా జరుగుటనుబట్టి యెవరును బలవంతము
చేయలేదు; ఎవడు కోరినట్టుగా వానికి పెట్టవలెనని తన కోపపనివారికి రాజు ఆజ్ఞనిచ్చియుండెను. 9 రాణియైన
వష్తి కూడ రాజైన అహష్వేరోషు కోటలో స్త్రీలకు ఒక విందు చేయించెను. 10 ఏడవ దినమందు రాజు ద్రాక్షారసము
త్రాగి సంతోషముగా నున్నప్పుడు, కూడివచ్చిన జనమునకును, అధిపతులకును రాణియైన వష్తి యొక్క సౌందర్యమును
కనుపరచవలెనని రాజకిరీటము ధరించుకొనిన ఆమెను తన సన్నిధికి పిలుచుకొని వచ్చునట్లు 11 రాజైన అహష్వేరోషు
ఎదుట ఉపచారము చేయు యెహూమాను బిజ్తా హర్బోనా బిగ్తా అబగ్తా జేతరు కర్కసు అను ఏడుగురు నపుంసకులకు
ఆజ్ఞాపించెను. ఆమె సౌందర్యవతి. 12 రాణియైన వష్తి నపుంసకులచేత ఇయ్యబడిన రాజాజ్ఞ ప్రకారము వచ్చుటకు
ఒప్పకపోగా రాజు మిగుల కోపగించెను, అతని కోపము రగులుకొనెను. 13 విధిని రాజ్య ధర్మమును
ఎరిగినవారందరిచేత రాజు ప్రతి సంగతి పరిష్కరించు కొనువాడు గనుక 14 అతడు కాలజ్ఞానులను చూచి -
రాణియైన వష్తి రాజైన అహష్వేరోషు అను నేను నపుంసకులచేత ఇచ్చిన ఆజ్ఞ ప్రకారము చేయక పోయినందున
ఆమెకు విధినిబట్టి చేయవలసిన దేమని వారినడిగెను. 15 అతని సన్నిధిని ఉండి రాజు ముఖమును చూచుచు,
రాజ్యమందు ప్రథమపీఠముల మీద కూర్చుండు పారసీకుల యొక్కయు మాదీయుల యొక్కయు ఏడుగురు ప్రధానులు
ఎవరనగా- కర్షెనా షెతారు అద్మాతా తర్షీషు మెరెను మర్సెనా మెమూకాను అనువారు. 16 మెమూకాను రాజు
ఎదుటను ప్రధానుల యెదుటను ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను - రాణియైన వష్తిరాజు ఎడల మాత్రము కాదు,
రాజైన అహష్వేరోషు యొక్క సకల సంస్థానములలోనుండి అధిపతులందరి యెడలను జనులందరి యెడలను
నేరస్థురాలెయను. 17 ఏలయనగా రాజైన అహష్వేరోషు తన రాణియైన వష్తిని తన సన్నిధికి పిలుచుకొని

రావలెనని ఆజ్ఞాపింపగా ఆమె రాలేదను సంగతి బయలుపడగానే స్త్రీలందరు దానివిని, ముఖము ఎదుటచే తమ
పురుషులను తిరస్కారము చేయుదురు. 18 మరియు పారసీకుల యొక్కయు మాదీయుల యొక్కయు నాయకపత్నులు
రాణి చేసినదాని సమాచారము విని, రాణి పలికినట్లు ఈ దినమందు రాజు యొక్క అధిపతులందరితో పలుకుదురు.
దీనివలన బహు తిరస్కారమును కోపమును పుట్టును. 19 రాజునకు సమ్మతి ఆయెనా వష్తి రాజైన అహష్వేరోషు
సన్నిధికి ఇకను రాకూడదని తమ యొద్ద నుండి యొక రాజాజ్ఞ పుట్టవలెను. అది తప్పకుండునట్లు పారసీకుల
యొక్కయు మాదీయుల యొక్కయు న్యాయము చొప్పున నియమింపవలెను. మరియు వష్తి కంటె యోగ్యురాలిని
రాణినిగా తాము చేయవలెను. 20 మరియు రాజు చేయు నిర్ణయము విస్తారమైన 20 తమ రాజ్యమందంతట
ప్రకటించిన యెడల, ఘనురాలుగాని అల్పురాలుగాని స్త్రీలందరు తమ పురుషులను సన్మానించుదురని చెప్పెను. 21
ఈ సంగతి రాజునకును అధిపతులకును అనుకూలముగా ఉండెను గనుక అతడు మెమూకాను మాట ప్రకారము
చేసెను.। ప్రతి పురుషులను సన్మానించుదురని చెప్పెను.। ఈ సంగతి రాజునకును 21 అధిపతులకును అనుకూలముగా
ఉండెను గనుక అతడు మెమూకాను మాట ప్రకారము చేసెను. 22 ప్రతి పురుషుడు తన యింటిలో అధికారిగా
నుండవలెననియు, ప్రతి పురుషుడు తన స్వభాష ననుసరించి తన యింటివారితో మాటలాడవలెననియు ఆజ్ఞ
ఇచ్చి, ప్రతి సంస్థానమునకు దాని వ్రాత ప్రకారముగాను, ప్రతి జనమునకు దాని భాష ప్రకారముగాను రాజు తన
సకలమైన సంస్థానములకు దానిని గూర్చిన తాకీదులు పంపించెను.

# Esther 1

1 Now it came to pass in the days of Ahasuerus, (this is Ahasuerus which reigned, from India even unto Ethiopia, over an hundred and seven and twenty provinces:)

2 That in those days, when the king Ahasuerus sat on the throne of his kingdom, which was in Shushan the palace,

3 In the third year of his reign, he made a feast unto all his princes and his servants; the power of Persia and Media, the nobles and princes of the provinces, being before him:

4 When he shewed the riches of his glorious kingdom and the honour of his excellent majesty many days, even an hundred and fourscore days.

5 And when these days were expired, the king made a feast unto all the people that were present in Shushan the palace, both unto great and small, seven days, in the court of the garden of the king’s palace;

6 Where were white, green, and blue, hangings, fastened with cords of fine linen and purple to silver rings and pillars of marble: the beds were of gold and silver, upon a pavement of red, and blue, and white, and black, marble.

7 And they gave them drink in vessels of gold, (the vessels being diverse one from another,) and royal wine in abundance, according to the state of the king.

8And the drinking was according to the law; none did compel: for so the king had appointed to all the officers of his house, that they should do according to every man's pleasure.

9Also Vashti the queen made a feast for the women in the royal house which belonged to king Ahasuerus.

10On the seventh day, when the heart of the king was merry with wine, he commanded Mehuman, Biztha, Harbona, Bigtha, and Abagtha, Zethar, and Carcas, the seven chamberlains that served in the presence of Ahasuerus the king,

11To bring Vashti the queen before the king with the crown royal, to shew the people and the princes her beauty: for she was fair to look on.

12But the queen Vashti refused to come at the king's commandment by his chamberlains: therefore was the king very wroth, and his anger burned in him.

13Then the king said to the wise men, which knew the times, (for so was the king's manner toward all that knew law and judgment:

14And the next unto him was Carshena, Shethar, Admatha, Tarshish, Meres, Marsena, and Memucan, the seven princes of Persia and Media, which saw the king's face, and which sat the first in the kingdom;)

15What shall we do unto the queen Vashti according to law, because she hath not performed the commandment of the king Ahasuerus by the chamberlains?

16And Memucan answered before the king and the princes, Vashti the queen hath not done wrong to the king only, but also to all the princes, and to all the people that are in all the provinces of the king Ahasuerus.

17For this deed of the queen shall come abroad unto all women, so that they shall despise their husbands in their eyes, when it shall be reported, The king Ahasuerus commanded Vashti the queen to be brought in before him, but she came not.

18Likewise shall the ladies of Persia and Media say this day unto all the king's princes, which have heard of the deed of the queen. Thus shall there arise too much contempt and wrath.

19If it please the king, let there go a royal commandment from him, and let it be written among the laws of the Persians and the Medes, that it be not altered, That Vashti come no more before king Ahasuerus; and let the king give her royal estate unto another that is better than she.

20And when the king's decree which he shall make shall be published throughout all his empire, (for it is great,) all the wives shall give to their husbands honour, both to great and small.

21And the saying pleased the king and the princes; and the king did according to the word of Memucan:

22For he sent letters into all the king's provinces, into every province according to the writing
thereof, and to every people after their language, that every man should bear rule in his own house,
and that it should be published according to the language of every people.